# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 327 | గురువారం 14 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులదాడి

- మల్లు భట్టివిక్రమార్క
- కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారన్న డిప్యూటీ సీఎం
- పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలన్న భట్టివిక్రమార్క
- దాడులు సమస్యలకు పరిష్కారం కాదన్న ఉపముఖ్యమంత్రి


# తూతూ మంత్రంగా సర్వే



- సమాచారం సేకరించేందుకు వెళ్లిన వారిపై జనం గరం!
- వారం రోజుల క్రితం ప్రారంభమయిన కులగణన సర్వే విషయంలో ఒకింత ప్రజలు భయాందోళనలు
- వ్యక్తిగత కుటుంబ వివరాలను చెప్పేందుకు కూడా పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు
- కొందరు తప్పుడు సమాచారం ఇచ్చి సిబ్బందిని త్వరగా పంపుతున్నారని తెలిసింది.
- కులగణన సర్వే ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది
- సమగ్ర సమాచారం లభిస్తుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి.

హైదరాబాద్

తెలంగాణలో వారం రోజుల క్రితం ప్రారంభమయిన కులగణన సర్వే విషయంలో ఒకింత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలను కూడా అడుగుతుండటంతో వాటిని చెప్పేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారు. ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. వ్యక్తిగత కుటుంబ వివరాలను చెప్పేందుకు కూడా పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదు. కొందరు తప్పుడు సమాచారం ఇచ్చి సిబ్బందిని త్వరగా పంపుతున్నారని తెలిసింది. దీంతో కులగణన సర్వే ఏ మేరకు సక్సెస్ అవుతుందన్నది చూడాల్సి ఉంది. సమగ్ర సమాచారం లభిస్తుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఫోన్ నెంబర్లు ఇచ్చేందుకు ఎక్కువ మంది ప్రజలు నిరాకరిస్తున్నట్లు ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. అదే సమయంలో ఆస్తుల - మిగతా3లో



## మీ కాళ్లపై మీరు నిలబడండి..

- అజిత్ పవార్ వర్గానికి 'సుప్రీం' అడ్వైజ్..
- ఎన్నికల్లో శరద్ పవార్ ఫొటోను ఉపయోగించొద్దు
- ఎందుకంటే రెండు పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నాయి
- శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కోర్టుకు వచ్చే బదులు ఎన్నికలపై దృష్టి సారించాలి

# గులాబీ పార్టీ.... ప్రాంతీయమా... జాతీయమా.

- బీఆర్ఎస్ పార్టీ మనుగడపై మరోసారి పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేశాయి.
- మహారాష్ట్ర ప్రజలారా బీజేపీ, కాంగ్రెస్ కు ఓటు వేయకండి.. ప్రాంతీయ పార్టీలకే ఓటు వేయండని కోరారు
- ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లో బీజేపీని నిలువరించింది ప్రాంతీయ పార్టీలేనంటూ చెప్పుకొచ్చారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలు




హైదరాబాద్

ఢిల్లీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీ మనుగడపై మరోసారి పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేశాయి. కేటీఆర్ ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు మాత్రమే ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మహారాష్ట్ర ప్రజలారా బీజేపీ, కాంగ్రెస్ కు ఓటు వేయకండి.. ప్రాంతీయ పార్టీలకే ఓటు వేయండని కోరారు. ప్రాంతీయ పార్టీలను బలోపేతం చేయండని, బీజేపీని ఆపే దమ్ము కాంగ్రెస్ కు లేదని వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లో బీజేపీని నిలువరించింది ప్రాంతీయ పార్టీలేనంటూ చెప్పుకొచ్చారు. అయితే తాను వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న బీఆర్ఎస్ పార్టీని - మిగతా3లో



## బుల్డోజర్ చర్యకు అధికారులదే బాధ్యత

- నష్టపరిహారం చెల్లించాలి
- సుప్రీం కీలక మార్గదర్శకాలు
- రాత్రిపూట ఇళ్ల ఖాళీ చేయించి మహిళలు, పిలలను రోడ్లపై నిలబెట్టడం సరైన చర్యకాదు

## కలెక్టర్‌పై దాడి వెనుక ఎవరున్నారో గుర్తించి చర్యలు తీసుకుంటాం



- ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శ
- నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్న మంత్రి
- రైతుల పేరుతో కొంతమంది దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆగ్రహం

హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై లగచర్లలో జరిగిన దాడి ఘటన వెనుక ఎవరు ఉన్నారో గుర్తించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇలాంటి ఘటనల ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దాడి ఘటనకు సంబంధించి నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్నారు. రైతుల పేరుతో కొంతమంది గులాబీ ముసుగు వేసుకొని దౌర్జన్యానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారో బయటకు రావాల్సి ఉందన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నది ఎవరో త్వరలో తేల్చుతామన్నారు. ప్రజలకు మంచి చేద్దామని తాము భావిస్తే బద్నాం చేయాలనుకోవడం దారుణమన్నారు.


### ఫోన్ ట్యాపింగ్ కేసు..

## నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు

- తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి
- కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు
- లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు.



ఫోన్ ట్యాపింగ్ కేసు ఆసక్తికర మలుపులు తీసుకుంటోంది. ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల చుట్టూ ఈ వ్యవహారం నడుస్తోంది. తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అందులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా - మిగతా3లో




## అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000

- కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయి
- ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు
- కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారు
- ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది

# బుల్డోజర్ చర్యకు అధికారులదే బాధ్యత

**ఢిల్లీ:** బుల్డోజర్ యాక్షన్ పేరుతో వ్యక్తుల ఇళ్లు, ఆస్తుల కూల్చివేతపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు జడ్జిల్లా మారి నిందితుల ఆస్తులను కూల్చే నిర్ణయం తీసుకోవడం సరికాదంటూ సుప్రీం వ్యాఖ్యానించింది. కేవలం ఓ కేసులో నిందితులు, దోషులుగా ఉన్నంతమాత్రాన వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేయడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. ఆస్తుల కూల్చివేతపై మార్గదర్శకాలను రూపొందించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై బుధవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఈ మేరకు కీలక మార్గదర్శకాలను వెలువరించింది.






సొంతింటి కలను కాలరాయకండి..

ప్రతి కుటుంబం సొంతింటిని కలిగి ఉండాలని ఎన్నో కలలు కంటుంది. నేరానికి శిక్ష కింద వారి ఆస్తులను లాక్కుని ధ్వంసం చేసే హక్కు అధికారులకు ఉంటుందా అనేది ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న. చట్టబద్దమైన పాలన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది. నిందితల నేరం రుజువు కాక ముందే వారిని శిక్షించే విధానాన్ని న్యాయవ్యవస్థ హర్షించదు అని జస్టిస్ గవాయ్ తీర్పు సందర్భంగా పేర్కొన్నారు.

వారిని కోర్టు విడిచిపెట్టదు..

ప్రజల ఆస్తులను ఏ కారణం చేత గానీ ధ్వంసం చేయరాదు. రాష్ట్రల ఏకపక్ష చర్యల నుంచి వ్యక్తులకు రక్షణ కల్పించే విధంగా రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను ఇచ్చింది. ఆస్తులను తీసి వేసేముందు వ్యక్తులకు సమాచారం ఇవ్వాల్సిన చట్ట నియమం ఒకటి ఉంది అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలుకానీ దాని ఎగ్జిక్యూటివ్ వ్యవస్థలు కానీ మితిమీరిన చర్యలు తీసుకోవడానికి వీల్లేదు. నిరంకుశత్వంతో నిందితులు, దోషుల హక్కులను రాష్ట్రాలు ఉల్లంఘించరాదు. ఏ అధికారి అయినా ఇటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడితే వారికి జరిమానా విధించాల్సి ఉంటుంది. హక్కుల విషయంలో దుర్మార్గంగా ప్రవర్తించిన వారిని న్యాయస్థానం విడిచిపెట్టదు అని కోర్టు తెలిపింది. కేవలం ఆరోపణల ఆధారంగా వ్యక్తులను దోషులుగా ప్రకటించలేం. వారు ఆస్తులకు నష్టం కలిగిస్తే అది న్యాయవ్యవస్థను ధిక్కరించడం కిందకే వస్తుంది. అధికారులు జడ్జులగా మారి నిందితుల ఆస్తులను కూల్చివేసే నిర్ణయాన్ని తీసుకోకూడదు అని కోర్డు రాష్ట్రాలకు మొట్టికాయలు వేసింది. ప్రతి వ్యక్తికి ఇంటి ద్వారా ఆశ్రయం పొందే హక్కు ఉంది. దానిని తొలగిస్తే ఆర్టికల్ 19 ప్రకారం ప్రాథమిక హక్కును ఉల్లంఘించిన నేరం కిందకు వస్తుంది అని కోర్టు చెప్పింది. తీర్పు సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ రాత్రిపూట మహిళలను, పిల్లలను వీధుల్లో నిలబడేలా చేయడం ఆమోదించదగినది కాదన్నారు. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా, నోటీసులు అందజేసిన నాటి నుంచి 15 రోజుల్లోపు కూల్చివేతలు చేపట్టే అధికారం ఎవరికీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కూల్చివేత ప్రక్రియలను వీడియో తీయాలని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వ భూమిలో అనధికారికంగా నిర్మాణాలు జరిగినా లేదా న్యాయస్థానం ద్వారా కూల్చివేతకు ఆదేశించినా తమ ఆదేశాలు వారికి వర్తించవని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం, క్రిమినల్ చట్టాల ప్రకారం నిందితులు, దోషులకు కూడా కొన్ని హక్కులు ఉంటాయని వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు..

కూల్చివేత ఉత్తర్వులు ఆమోదించబడిన తర్వాత కూడా అవసరమైతే వాటిని సవాలు చేయడానికి బాధిత పక్షానికి సమయం ఇవ్వాలి. రాత్రిపూట ఇళ్లు ఖాళీ చేయించి మహిళలు, పిలలను రోడ్లపై నిలబెట్టడం సరైన చర్యకాదని సుప్రీం పేర్కొంది. షోకాజ్ నోటీసు లేకుండా కూల్చివేత చేయకూడదు. దానికి మున్సిపల్ చట్టాలలో ఇచ్చిన సమయం ప్రకారం లేదా నోటీసు తేదీ నుంచి 15 రోజులలోపు ఏది ఆలస్యం అయితే దానికి సమాధానం ఇవ్వాలి.

మునుపటి తేదీ నుంచి ఎలాంటి ఆరోపణలు వచ్చినా కూల్చివేతలను నిలిపివేయాలని కలెక్టర్ ద్వారా షోకాజ్ నోటీసు పంపబడుతుంది. నేటి నుంచి నెల రోజుల్లోగా నిర్మాణాల కూల్చివేతలకు నోడల్ అధికారిని డీఎం నియమించనున్నారు.

నోటీసు ఉల్లంఘన రకం, వ్యక్తిగత విచారణ తేదీ, విచారణ రావాల్సిన వారి వివరాలు అందులో తెలియజేస్తారు. నిర్దిష్ట డిజిటల్ పోర్టల్లో దానిని అందుబాటులో ఉంచుతాం.

అథారిటీ వ్యక్తిగా విచారణను నిర్వహిస్తుంది. అన్ని నిమిషాలు రికార్డ్ చేయబడుతుంది. ఆ తర్వాత తుది ఉత్తర్వు జారీ చేయబడుతుంది. ఇది చట్టవిరుద్ధమైన నిర్మాణం చర్చించదగినదేనా అని సమాధానం ఇవ్వాలి. కూల్చవేత ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలి. కూల్చివేతలను వీడియో తీసి నివేదికను డిజిటల్ పోర్టల్ లో ఉంచాలి.

కూల్చివేత నిబంధనలను ఉల్లంఘించిన అధికారులు బాధితుల ఆస్తులపై బాధ్యత వహించాల్సి ఉంటుంది. నష్టపరిహారం చెల్లించడంతో పాటు వారి వ్యక్తిగత ఖర్చులకు కూడా బాధ్యత అధికారులదే అవుతుంది.

నోటీసు బ్యాక్-డేటింగ్ ఆరోపణలను నిరోధించడానికి యజమాని/ఆక్రమణదారుకు షోకాజ్ నోటీసు అందిన వెంటనే, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి సమాచారం పంపబడుతుంది. స్వయంచాలక రసీదు వారి కార్యాలయం ద్వారా ఉండాలి.

ప్రతి మునిసిపల్ స్థానిక అధికారం ఈరోజు నుండి 3 నెలలలోపు నిర్దేశించబడిన డిజిటల్ పోర్టల్‌ను కేటాయించాలి, అందులో సేవకు సంబంధించిన వివరాలు, నోటీసును అతికించడం, ప్రత్యుత్తరం ఆమోదించబడిన ఆర్డర్ అందుబాటులో ఉండాలి.

# వైసీపీ ఎమ్మెల్యేల యూ టర్న్... అసెంబ్లీకి వెళ్దామంటూ సూచనలు

**విజయవాడ :** అసెంబ్లీకి వెళ్లేదే లేదని పార్టీ ఎమ్మెల్యేలను కూడా ఓ మాట అడగకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. వచ్చింది 11 సీట్లే అవడంతో టెక్నికల్ గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కదు. మరి 40 శాతం ఓట్ షేర్ దక్కించుకున్న పార్టీ ప్రజల పక్షాన సభలో ఎలా నిలబడాలో తెలియదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. సభలో ఏదో జరుగుతుందని లేనిపోని డౌట్లు పెట్టుకుని వెళ్లకుండా ఉండడం ఏంటని అంటున్నారు. చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు. ఐదుగురిని లాగేస్తే 17-18 మంది అవుతారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండదు లాగేద్దాం అని కొందరన్నారని, అలా చేసి ఉంటే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండేది కాదు. అక్కడ కూర్చుని ఉండేవారు కాదంటూ మాట్లాడారు. అంటే ప్రతిపక్ష హోదా దక్కాలంటే ఏ పార్టీకైనా 10 శాతం సీట్లు ఉండాలన్నది అందరికి తెలిసిన లెక్కే కదా. మరి ఇప్పుడు 11 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష హోదా అడగడమే అసలైన వింతవాదన.ఇప్పుడు అసలు టాపిక్ ఏంటంటే.. అసెంబ్లికి వెళ్లేది లేదని జగన్ అంటున్నారు. దూరంగా ఉంటున్నారు కూడా. కారణం.. అందరు ఎమ్మెల్యేల మాదిరే తనకు కూడా 2 నిమిషాలే మైక్ ఇస్తారని, కావాలనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని చెబుతున్నారు. మాజీ సీఎం అసలు అసెంబ్లీకి వెళ్లను అనడానికి ఇదే మెయిన్ రీజనా.. మరేదైనా ఉందా అన్న విషయం చుట్టూ చర్చ జరుగుతోంది. అయితే తెరవెనుక లెక్కలు చాలానే ఉన్నాయంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్లు గెలిచినవి నాలుగే పార్టీలు. అందులో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అవి అధికార పక్షం. మరి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది వైఎస్సార్ సీపీ మాత్రమే. కానీ తాము అక్కడ మాట్లాడం.. సభ బయటే మాట్లాడుతాం అంటోంది వైసీపీ. నిజానికి అసెంబ్లికి వెళ్లకూడదు అన్న నిర్ణయం తీసుకోవడంపై వైసీపీలో అంతర్గతంగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి.ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి. నేను అక్కడికి రాను.. ఇక్కడికి రాను.. అనడం ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పు అన్న వాదన కూడా పెరుగుతోంది. రైట్.. వైసీపీ అధినేత జగన్ సభకు వెళ్లకూడదని బలమైన నిర్ణయం తీసుకున్నారు. బాగానే ఉంది.. మరి మిగితా 10 మంది ఎమ్మెల్యేల అభిప్రాయం అసలు తీసుకున్నారా లేదంటే ఏకపక్షంగా తన నిర్ణయాన్ని అందరిపై రుద్దారా అన్న చర్చ పార్టీలో అంతర్గతంగా నడుస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఆర్నెళ్లు కూడా కాలేదు. ఇప్పటి నుంచే సభకు వెళ్లకుండా ఉండడం అంటే రాజకీయంగా పార్టీకి పెద్ద దెబ్బే పడుతుందన్నది టాక్. ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా ఎన్నికై? ప్రజాసమస్యలు ప్రస్తావించాల్సిన అసెంబ్లీకి హాజరుకాకపోతే ప్రజలు మనల్ని క్షమించరేమో అని అటు ఓడిపోయిన ఎమ్మెల్యేలు, గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు తెగ బాధపడిపోతున్నారట.ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అదే ప్రజల తరపున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో



నిలదీయాల్సింది పోయి ఇలా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణాలతో అసెంబ్లికి వెళ్లకపోవడం ఏంటని మదనపడిపోతున్నారట. ఇలా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల దగ్గరకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తాం అన్నది కూడా లోలోన ఇబ్బందిపెడుతున్న మ్యాటర్. గతంలో 151మంది ఎమ్మెల్యేల బలం వైసీపీకి ఉన్నపుడు కేవలం 23సీట్లు మాత్రమే గెలిచిన చంద్రబాబు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని అలాంటప్పుడు మనం మాత్రం ఎందుకు హాజరుకాకూడదన్న పాయింట్ చుట్టూ వైసీపీలో సీరియస్ గా చర్చ సాగుతోందంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలా.. వద్దా అన్న విషయంపై తమ అభిప్రాయం తీసుకోకుండా.. జగన్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చుట్టూ కూడా ఇంటర్నల్ గా డిస్కషన్ నడుస్తోందంటున్నారు.సభకు ఎందుకు వెళ్లొద్దో.. అధినేతను నేరుగా పట్టుకుని అడగలేరు. అదే సమయంలో తమ నియోజకవర్గాల్లో ప్రజలకు సరైన జవాబు చెప్పలేరు. ఎందుకంటే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, మైక్ 2 నిమిషాల్లోనే కట్ చేస్తారని చెప్పడం ఏమాత్రం ప్రజలు నమ్మే విషయాలుగా కనిపించడం లేదు. అసలు సభకు వస్తే కదా.. మైక్ ఎన్ని నిమిషాల్లో కట్ చేస్తారో తెలిసేది అన్న పాయింట్ కూడా వినిపిస్తున్నారు. ఓవరాల్ గా ఏ లెక్కన చూసినా? అసెంబ్లీకి హాజరుకాకపోవడం అనేది.. పార్టీకి పెద్ద దెబ్బ అని దిగులుపడుతున్న పరిస్థితి. పైకి మాత్రం జగన్ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్టు మాట్లాడుతున్నప్పటికీ.. అంతర్గతంగా మాత్రం నేతలంతా ఇదే అంశాన్ని చర్చించుకుంటున్నారట.గతంలో టీడీపీలో గెలిచిన 23మందిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలో చేరిన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ సభ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత చంద్రబాబు ఒక్కరే.. అసెంబ్లీలో సింగిల్ గా ఉండి వైసీపీని ప్రశ్నించారని గుర్తుకు తెస్తున్నారు. ఆ నాడు వైసీపీకి చెందిన 151మంది ఎమ్మెల్యేలు ఒక పక్క.. చంద్రబాబునాయుడు మాత్రమే మరోపక్క నిలబడి వాయిస్ వినిపిస్తే? ఇప్పుడు 11 సీట్లతో ఉన్న వైసీపీ అసలు సభకే వెళ్లొద్దనుకోవడం కచ్చితంగా చారిత్రక తప్పు అవుతుందన్న వాయిస్ వినిపించుకుంటున్నారంటున్నారు. నిజానికి చంద్రబాబు సతీమణి గురించి సభలో తప్పుగా మాట్లాడడంతో ఆయన.. మళ్లీ సీఎం అయ్యాకే సభకు వస్తానని చెప్పారు.అయితే ఆ తర్వాత టీడీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చారు. ఆ కాంటెక్స్ట్ వేరు. అంతెందుకు మాజీ సీఎం జగన్ విషయమే చూద్దాం. 2014-2019 మధ్య 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకోవడం, అందులో ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో 2017 అక్టోబర్ 25న నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శాసన సభాపక్ష సమావేశంలో జగన్.. ఇక తాను అసెంబ్లీకి వెళ్లనని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని ప్రకటించారు. అప్పటి నుంచి అసెంబ్లీకి వెళ్లని జగన్ 2019 ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే సీట్లతో సీఎం అయిన తర్వాతే శాసన సభలో అడుగుపెట్టారు. ఇలా నిర్ణయం తీసుకోవడం మరో లెక్క. కానీ ఇప్పుడు సీన్ చూస్తే ఎవరూ ఏమీ అనలేదు. ఎవరూ ఎవర్ని చేర్చుకోలేదు. అయినా సరే సంబంధం లేని టాపిక్ లు తెరపైకి తెచ్చి సభ నుంచి తప్పుకోవాలని చూస్తున్నారన్న పాయింట్ ను కూటమి పార్టీలు వినిపిస్తున్నాయి.ఇక అసెంబ్లీకి వెళ్లకుండా.. మీడియా ముందే ప్రభుత్వాన్ని నిలదీస్తానంటూ జగన్ చెప్పిన మాటని కూడా తప్పుబడుతున్నారట ఆ పార్టీ నేతలు. ఒకవేళ మీడియా ముందు మాత్రమే నిలదీస్తానన్న జగన్.. అన్ని మీడియా సంస్థల్ని ఆ ప్రెస్ మీట్లకు పిలవకుండా కేవలం తనకు అనుకూలంగా ఉండే వారిని మాత్రమే పిలిచి మాట్లాడితే అది కూడా మైనస్ అవుతుందంటున్నారు. ప్రెస్ మీట్లో చెప్పదలుచుకున్న విషయం చెప్పడం కాదు.. ప్రశ్నలు అడిగితే చెప్పే పరిస్థితి కూడా ఉండాలన్న వాయిస్ ను అటు సొంత పార్టీ నేతలు, ఇటు ప్రత్యర్థి పార్టీ నేతలు వినిపిస్తున్నారు. సో ఏ లెక్కన చూసుకున్నా? సభకు వెళ్లొద్దని మాజీ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం అసలే కరెక్ట్ కాదన్న వాదనైతే వినిపిస్తోంది.

## అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000





**రాంచీ:** సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఇంటికి కేంద్రం రూ.75,000 నుంచి రూ.80,000 ఇస్తుందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. సోలార్ ప్యానెల్స్ నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌కు ఎలక్ట్రిసిటీ బిల్లు ఉండదని చెప్పారు. ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలుచేస్తుందని జారా?ండ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ తెలిపారు.

**పాలకులు మీకేమిచ్చారు?**

కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయని, అయినప్పటికీ సంథాల్ పరగణకు వారు ఇచ్చినది కేవలం వలసలు, పేదరికం, నిరుద్యోగమేనని ప్రధాని విమర్శించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు సంబంధించి అత్యంత ప్రమాదకరమైన ఉద్దేశాలతో ఉందని ఆయన విమర్శించారు. ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఐక్యంగా నిలవాలని కోరారు. ఒకటిగా ఉంటేనే మీరంతా సురక్షితంగా ఉంటారని, దీనిపై అప్రమత్తం చేసేందుకే తాను ఇక్కడకు వచ్చానని చెప్పారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ బుధవారంనాడు జరిగింది. 43 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగగా, రెండవ విడతగా 38 నియోజకవర్గాల్లో నవంబర్ 23న పోలింగ్ జరుగుతుంది. దీంతో పోలింగ్ ముగుస్తుంది. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## మీ కాళ్లపై మీరు నిలబడండి..



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్సీపీ అజిత్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. శరద్ పవార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం అజిత్ పవార్ వర్గాన్ని ఉద్దేశించి.. మీ కాళ్లపై మీరు నిలబడడం నేర్చుకోండని చెప్పింది. ఎన్నికల్లో శరద్ పవార్ ఫొటోను ఉపయోగించొద్దని చెప్పింది. ఎందుకంటే రెండు పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నాయని చెప్పింది. శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కోర్టుకు వచ్చే బదులు ఎన్నికలపై దృష్టి సారించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం పేర్కొంది. శరద్ పవార్ ఫొటోలు, పాత, కొత్త వీడియో క్లిప్‌లను ఎన్నికల్లో ఉపయోగించవద్దని తన కార్యకర్తలకు చెప్పాలని అజిత్ పవార్ తరఫు న్యాయవాది బల్బీర్ సింగ్‌కు సుప్రీంకోర్టు చెప్పింది.

ఈ కేసు విచారణ సందర్భంగా అజిత్ పవార్, శరద్ పవార్ మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్న ప్రజలు తెలివైన వారని బెంచ్ పేర్కొంది. కానీ, ఈ ఏఐ యుగంలో వారు సైతం మోసపోవచ్చని చెప్పింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ విషయమై శరద్ పవార్ వర్గం తరఫున పిటిషన్ దాఖలైంది. ఇందులో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఒకరు శరద్ పవార్ మద్దతు తెలిపే వీడియో క్లిప్‌ను వైరల్ చేశారన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరగనున్నాయి. 288 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న జరుగనున్నది. కాంగ్రెస్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతో కూడిన ప్రతిపక్ష ఎంవీఏ కూటమి.. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో కూడిన మహాయుతి కూటమిని సవాల్ చేస్తూ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## విజయసాయిరెడ్డికి ఎందుకంత ప్రేమ



**విశాఖపట్టణం :** టీడీపీ నేతలపై ఆ వైసీపీ నేతకు ఉన్నట్లుండి ఒక్కసారిగా ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చిగురించాయి. ఏకంగా ఆ నేతలకు సంఘీభావంగా ట్వీట్ కూడా చేశారు ఆ వైసీపీ నేత. వారికి అన్యాయం జరుగుతోంది.. నేను ఒప్పుకోననే రీతిలో ఆ నేత ట్వీట్ చేసిన తీరుకు సొంత పార్టీ నేతలే షాకయ్యారట. ఇంతకు ఆ నేత ఎవరో తెలుసా.. సాక్షాత్తు వైసీపీ నేత విజయసాయిరెడ్డి.మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. ఈ జిల్లాలో ఎన్నికల వేళ ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీకి షాక్ అని చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లా పరిధిలో కేవలం 3 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వైసీపీకి దక్కాయి. మిగిలిన సీట్లన్నీ టీడీపీ కూటమి సొంతమయ్యాయి. జిల్లా కేంద్రమైన కడప నియోజకవర్గం కూడా టీడీపీ వశమైంది. 2019 ఎన్నికలలో వైసీపీ క్లీన్ స్వీప్ చేయగా, 2024 ఎన్నికలకు మాత్రం టీడీపీ కూటమి హవా సాగింది. అయితే ఎంతైనా మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కావడంతో, ఈ ఫలితాలు కొంచెం వైసీపీకి మింగుడు పడని పరిస్థితి. ఊహించని ఫలితాలతో టీడీపీ ఈ జిల్లాలో కూడా జోష్ పెంచిందని చెప్పవచ్చు.తరుణంలో తాజాగా వైసీపీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి ఏకంగా కడప టీడీపీ నేతలకు మద్దతుగా ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ద్వారా తాను టీడీపీ నేతలకు మద్దతుగా ఉన్నట్లు చెప్పకనే చెప్పారు విజయసాయిరెడ్డి.ఇంతకు ఆ ట్వీట్ లో ఏముందంటే.. మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కడప జిల్లా టీడీపీ నేతలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇటీవల ప్రకటించిన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో కూడా చోటు దక్కలేదని, అలాగే నామినేటెడ్ పదవుల్లో సరిపడా పదవులు లేకపోవడంతో కడప నుండి టీడీపీ, స్వంత నేతలను కూడా పక్కన పెడుతోందని విమర్శించారు. అంతేకాదు రెండు సంవత్సరాలలోగా తప్పనిసరిగా కడప టీడీపీ నేతలందరూ వైసీపీలో చేరడం ఖాయమంటూ జోస్యం చెప్పారు.ఈ ట్వీట్ ను చూస్తే కడప టీడీపీ నేతలను రెచ్చగొట్టే ధోరణిలో వైసీపీ ప్రయత్నిస్తుందని టీడీపీ నేతలు అంటున్నారు. ఎవరికి ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వాలన్నది తమ పార్టీ అధినేత అభిప్రాయమని, ఇటువంటి వాటిని తాము లెక్క చేసేది లేదంటున్నారు టీడీపీ నేతలు. ఏదిఏమైనా టీడీపీ నేతలపై విజయసాయి రెడ్డి ఆప్యాయత అనురాగాలు చూస్తుంటే, వైసీపీ చూపు కడప వైపే ఉందన్న అభిప్రాయం కూడా వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. ఈ కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో నిందితులతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పలుమార్లు మాట్లాడారు. త్వరలో మరికొంత మంది రాజకీయ నేతలకు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారని సమాచారం.

ఏ క్షణమైనా స్వదేశానికి.. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించేందుకు పోలీసులు ప్రయత్నం కొనసాగిస్తున్నారని తెలిసింది. ఈ మేరకు ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీస్ చేరవేశారని వినిపిస్తోంది. ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి విదేశాంగ శాఖకు కూడా సమాచారం అందజేశారట. ఆయన్ను ఏ క్షణమైనా స్వదేశానికి రప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభాకర్ రావును విచారిస్తే ఈ కేసులో కీలక పురోగతి ఉండే ఛాన్స్ ఉంది. అందుకే ఆ దిశగా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

### బిగుస్తున్న ఉచ్చు

రాష్ట్రాన్ని కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందని అనుకున్నారు. కానీ ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవడం ప్రకంపనలు రేపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉపఎన్నిక టైమ్‌లో విపరీతంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని, గత సర్కారు దీనిపై బాగానే ఆధారపడిందని వినికిడి. అందుకే ఆ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. జిల్లాకు చెందిన చిరుమర్తి లింగయ్యతో పాటు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల



శేఖర్ రెడ్డి (భువనగిరి), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ)కు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారని సమాచారం. వీరిలో తొలుత చిరుమర్తికి నోటీసులు ఇచ్చారని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసు ఆసక్తికర మలుపులు తీసుకుంటోంది. ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల చుట్టూ ఈ వ్యవహారం నడుస్తోంది. తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అందులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా ఉన్నారు. ఈ కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో నిందితులతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పలుమార్లు మాట్లాడారు. త్వరలో మరికొంత మంది రాజకీయ నేతలకు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారని సమాచారం.

### ఏ క్షణమైనా స్వదేశానికి..

ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించేందుకు పోలీసులు ప్రయత్నం కొనసాగిస్తున్నారని తెలిసింది. ఈ మేరకు ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీస్ చేరవేశారని వినిపిస్తోంది. ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి విదేశాంగ శాఖకు కూడా సమాచారం అందజేశారట. ఆయన్ను ఏ క్షణమైనా స్వదేశానికి రప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభాకర్ రావును విచారిస్తే ఈ కేసులో కీలక పురోగతి ఉండే ఛాన్స్ ఉంది. అందుకే ఆ దిశగా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

### బిగుస్తున్న ఉచ్చు

రాష్ట్రాన్ని కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందని అనుకున్నారు. కానీ ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవడం ప్రకంపనలు రేపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉపఎన్నిక టైమ్‌లో విపరీతంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని, గత సర్కారు దీనిపై బాగానే ఆధారపడిందని వినికిడి. అందుకే ఆ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. జిల్లాకు చెందిన చిరుమర్తి లింగయ్యతో పాటు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ)కు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారని సమాచారం. వీరిలో తొలుత చిరుమర్తికి నోటీసులు ఇచ్చారని తెలుస్తోంది.

# గులాబీ పార్టీ.... ప్రాంతీయమా... జాతీయమా...

-మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీ అధినేత కేసీఆర్ జాతీయ పార్టీగా మార్చిన సంగతి కేటీఆర్ విస్మరించరా లేక ప్రాంతీయ పార్టీ వాదమే బీఆర్ఎస్ ను తిరిగి బలపేతం చేస్తుందన్న వ్యూహంతో మాట్లాడుతున్నారా అన్న గందరగోళంపార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ఇది ఇలా ఉండగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా కేసీఆర్ 2001, ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించారు. దేశంలో గుణాత్మక మార్పు తీసుకోస్తామంటూ 2022 అక్టోబరు 5న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి సర్వసభ్య సమావేశంలో పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ తీర్మానించారు. 2022 డిసెంబరు 22న తెలంగాణ శాసనసభ, తెలంగాణ శాసనమండలిలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ను భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గా మారుస్తూ బులెటిన్ జారీ చేసింది. 2023 జనవరి 2న అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ తన స్థానిక విభాగాన్ని సృష్టించింది. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పోటీ చేసింది. పలువురు జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులతో ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఆబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తామని, భూకంపం పుట్టిస్తామంటు కేసీఆర్ గర్జించారు. పార్టీ మార్పు తర్వాతా మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తొలి విజయం సాధించింది. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఊహించని విధంగా ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క స్థానం గెలవకపోగా, పలుచోట్ల మూడో స్థానానికి




పరిమితమైంది. ఈ ప్రభావంతో పొరుగు రాష్ట్రాల్లో విస్తరణపై కేసీఆర్ ప్రస్తుతం ఆసక్తి చూపడం లేదు. గతంలో అధికారంలో ఉండగా కేసీఆర్ కలిసిన...లేక ఆయనను కలిసిన ఇతర రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులలో ఒక్కరు కూడా అధికారం పోయాక ఆయన దరికి రాలేదు. దీంతో జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ ఒంటరిగా మిగిలారు. అటు పార్టీ శ్రేణులు, నాయకులు కూడా తమకి బీఆర్ఎస్ పేరు కలిసి రాలేదని.. పార్టీ పేరును తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ కేటీఆర్, హరీష్ రావులు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రయోజనాలు సాధ్యమవుతాయంటూ తిరిగి ప్రాంతీయ పార్టీ వాదాన్ని వినిపించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్ గా మారబోతుందన్న ప్రచారం బలపడింది. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా కేటీఆర్ మరోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రాంతీయ పార్టీ అనేలా చేసిన వ్యాఖ్యలు అసలు బీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీనా ప్రాంతీయ పార్టీనా అన్న గందరగోళాన్ని గులాబీ కేడర్ లో తిరిగి రగిలించాయి.

# తూతూ మంత్రంగా సర్వే

-మొదటిపేజీ తరువాయి

వివరాలను కూడా చెప్పేందుకు ముందుకు రావడం లేదు. ఆస్తుల వివరాలను తీసుకుని మీరు ఏం చేసుకుంటారన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. కొందరయితే నేరుగా తాము ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేది లేదని ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. మరికొందరు మాత్రం సమాధానాలను దాటవేసేందుకు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమగ్ర సర్వే కారణంగా తమకు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు అందకుండా పోతాయోమోనన్న భయం ప్రజల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అదేసమయంలో రేషన్ కార్డులను కూడా తొలగిస్తారన్న ప్రచారంతో పూర్తి సమాచారం చెప్పేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు. ఒకటి కాదు రెండు కాదు.. 75 ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంది. బీసీ డిక్లరేషన్ అయితే తమకు ఈ సర్వే వల్ల ఏం లాభం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నవంబరు 6వ తేదీ నుంచి కులగణన సర్వేచేపట్టినా ఇప్పటి వరకూ పెద్దగా సర్వే ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణం బీసీ కులగణన చేపడితే తమ వివరాలను ఎందుకు సేకరిస్తున్నారన్న ప్రశ్నలకు ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఇరవై ఆరు రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని తెలిసినప్పటికీ ప్రజలు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం తమకు ఏమాత్రం లాభం లేనిసర్వేకు ఎందుకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. కులగణన అంటూ ప్రభుత్వం.. అయితే అన్ని వివరాలు ఎందుకని ప్రజలు.. ఇలా తెలంగాణ సర్కార్ చేపట్టిన సర్వేకు కష్టాలు తప్పడం లేదు. కులగణన పేరుతో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు అడగడంపై పబ్లిక్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే కోసం రూపొందించిన ఫార్మాట్ విషయంలో అభ్యంతరాలు తెలుపుతున్నారు జనాలు. సర్వే ఫామ్‌లో నేరుగా 56 ప్రశ్నలు ఉన్నాయి. సబ్‌గా టైటిల్‌గా ఉన్న ప్రశ్నలు లెక్కిస్తే 70కి పైగా అవుతున్నాయి. ఈ ప్రశ్నల్లో చాలావరకు వ్యక్తిగత సమాచారాన్ని అడగటంపై ప్రజలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆస్తులు..ఉద్యోగస్తుల జీతభత్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉండటంపై పబ్లిక్ మండిపడుతున్నారు. అన్ని వివరాలు ఎందుకు ఇవ్వాలంటూ ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా కాన్ఫిడెన్షియల్‌గా ఉండే ఆస్తులను ఎలా బహిర్గతం చేస్తామంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్తులు, జీతభత్యాల వివరాలను పూర్తిగా చెప్తే ఏమవుతుందో అని భయం వెంటాడుతోంది. మరోవైపు ఈ పూర్తి సమగ్ర సమాచారంతో..ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తారేమోనని అనుమానం వ్యక్తమవుతోంది. వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డులకు అనర్హత విధిస్తారేమోనన్న ఆందోళనలో ఉన్నారు జనం. అందుకే సర్వే విషయంలో ప్రజల నుంచి అంత సానుకూలత వ్యక్తం కావడం లేదనే టాక్ వినిపిస్తోంది. గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఉండగానే మళ్లీ కొత్తగా సర్వే చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ కుల సర్వేనే చేయాలనుకుంటే ఈ వ్యక్తిగత ఆదాయానికి సంబంధించిన ప్రశ్నలు ఏంటి అంటూ నిలదీస్తున్నారు. కులగణన పేరుతో చేస్తున్న ఇంటింటి సర్వేపై ప్రజల నుంచి భిన్నమైన వాదన వినిపిస్తుండటంతో సర్కారు పెద్దలు రంగంలోకి దిగుతున్నారు. బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రంగంలోకి దిగి సర్వే పట్ల ప్రజలు అనుమానం పడాల్సిన అవసరం లేదంటూ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. మంత్రి హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్‌తో కలసి స్వయంగా సర్వేలో పాల్గొని వివరాలు నమోదు చేశారు. ప్రజా ప్రతినిధులు ఇంటింటి కుటుంబ సర్వేలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. సర్వే ద్వారా మీ కుల బలమెందో తెలిస్తే సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక వేయడానికి అవకాశం ఉంటుందని సర్వేకు సహకరించాలని కోరుతున్నారు. ఈ సమగ్ర సర్వే ద్వారా ఎవరెంతో వారికంత ఆలోచనలతో తేడాలు సరిచేయడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు. ప్రభుత్వం వివరణ ఎలా ఉన్నా.. ప్రజలు మాత్రం ఎన్యుమరేటర్లకు అన్ని వివరాలు చెప్పడం లేదు. కొందరు అయితే కనీస వివరాలు ఇచ్చేందుకు కూడా ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగాలు, జీతాలు, అకౌంట్ నెంబర్లు, ఆస్తుల వివరాలు అడగటం వెనక ఏదో కహాని ఉందని మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలనే అమలు చేయకుండా ఇప్పటికే వస్తున్న పథకాలకు కోత పెట్టే కుట్ర జరుగుతుందంటూ జనం తిట్లదండకం అందుకుంటున్నారు. వ్యక్తిగత ఆస్తులు ఆదాయం వంటి అంశాలను సర్వే నుంచి పక్కన పెట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలను కూడా ప్రజల్లో పెద్దగా పరిగణలోకి తీసుకోవడం లేదట. ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు ఇష్టమనిపిస్తే సమాధానం చెప్తున్నారట. లేకపోతే లైట్ తీసుకుంటున్నారట. కొందరు అయితే అన్ని వివరాలు ఇస్తున్నారు. ఇదేంటి సర్వే అన్నప్పుడు అందరి దగ్గర అన్ని వివరాలు తీసుకోవాలి కదా. కొందరు వివరాలు ఇవ్వడం లేదు. మరికొందరి దగ్గర అన్ని వివరాలు తీసుకుంటున్నారు ఇదెక్కడ లెక్క అంటూ పబ్లిక్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వే కష్టాలను ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కలెక్టర్‌పై కావాలనే బీఆర్ఎస్ శ్రేణులాడి



గచర్లలో కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు. తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తేనే ప్రపంచంతో పోటీ పడగలదన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలని, అందుకే పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఫార్మా సిటీ కోసం భూమి కోల్పోతున్న రైతుల బాధను తాము అర్థం చేసుకోగలమన్నారు. అందుకే వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు అమాయక గిరిజనులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడికి ఉసిగొల్పారని మండిపడ్డారు. కలెక్టర్, అధికారులపై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. దాడులు సమస్యలకు పరిష్కారం కాదని గుర్తించాలన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యమని, భావవ్యక్తీకరణకు స్వేచ్ఛ ఉందన్నారు. తెలంగాణకు పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేనట్లుగా ఉందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అధికారులపై దాడులు చేస్తే వెనక్కి తగ్గుతామని భావిస్తున్నారేమో... కానీ అలా జరగదని స్పష్టం చేశారు. వారి కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? అని ప్రశ్నించారు. ఉద్యమం సమయంలో కూడా అమాయకులను రెచ్చగొట్టి ప్రాణాలు తీశారని ఆరోపించారు.

## అల్లుడి కంపెనీ కోసం.. రైతులపై రేవంత్ రెడ్డి దౌర్జన్యాలు..!



హైదరాబాద్ : తన అల్లుడి కంపెనీ కోసమే రైతులపై సీఎం రేవంత్ రెడ్డి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ ఆదేశాలతో కొడంగల్ రైతులను అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టిన పోలీసులు.. రిమాండ్‌కు తరలిస్తుంటే రైతులు నడవలేకపోయారని కేటీఆర్ తెలిపారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

రైతులకు మెడికో లీగల్ పరీక్షలు వెంటనే చేయాలి.. ప్రభుత్వ వ్యవస్థ మీద నమ్మకం లేదు కాబట్టి ప్రైవేట్ డాక్టర్లతో పరీక్షలు నిర్వహించాలని మేజిస్ట్రేట్‌ను కేటీఆర్ కోరారు. ముఖ్యమంత్రి సోదరుడు తన్ని తీసుకుంటామని రైతులను బెదిరించిన ఆడియో ఉంది. ఫార్మా విలేజ్ వద్దని కొడంగల్ రైతులు సీఎం ను, మమ్మల్ని, బీజేపీ వాళ్లను కూడా కలిశారు. కొడంగల్ రగలుతుండటానికి ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాలోచిత నిర్ణయాలే కారణం. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన చందంగా ఉంది ఈ ప్రభుత్వం తీరు అని కేటీఆర్ మండిపడ్డారు.

సొంత నియోజకవర్గంలో రైతులు అరెస్ట్ అవుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ప్రచారానికి వెళ్లాడు. జాతీయ కాంగ్రెస్ నేతలకు తాబేదారుగా వ్యవహరిస్తూ ఇక్కడ పాలన గాలికి వదిలేశాడు. పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయలేదు కిడ్నాప్ చేశారు. ఆయనేమైనా బందిపోటా? భూసేకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీ, పేద బీసీల భూములను రేవంత్ రెడ్డి తన అనుచరులు, కుటుంబ సభ్యులకు ఇచ్చి రియల్ ఎస్టేట్ దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొడంగల్‌లో ఇంటర్నెట్‌ను బంద్ పెట్టారు. అసలు ఇంటర్నెట్ బంద్ చేయటానికి వీలు లేదు. ఏ విధంగా పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేస్తారు. రైతులను లాక్కొని అర్ధరాత్రి పూట అరెస్ట్ చేశారు. ఇంట్లో వేడుకలు, కార్యక్రమాలు ఉన్నప్పటికీ రైతులను అరెస్ట్ చేసి వాళ్లను ఇబ్బంది పెట్టారు. ఇది పేదలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం. ఇది ఊరికే నేను చెప్పటం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడికి చెందిన మ్యాక్స్ బీఎన్ కంపెనీ విస్తరణ కోసమే రైతుల భూములను తీసుకుంటున్నారు. అన్నం శరత్ అనే వ్యక్తి కూడా ఉన్నాడు. ఆయన మెడికవర్ హాస్పిటల్ ఓనర్. మెడికవర్ హాస్పిటల్ ఓవర్ అన్నం శరతే. ఆయన అల్లుడు, రేవంత్ రెడ్డి అల్లుడు ఇద్దరు ఒకే సంస్థలో డైరెక్టర్లు. వాళ్లిద్దరి కోసమే ఫార్మా విలేజ్ పేరుతో అక్రమాలు చేసేందుకు ముఖ్యమంత్రి కుట్ర చేస్తున్నాడు. బెంగళూరులోనూ మెడికవర్ హాస్పిటల్‌ను అక్కడి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రారంభించారని కేటీఆర్ గుర్తు చేశారు.

## పోరుబాటలో గులాబీ నేతలు

**కరీంనగర్ :** ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరుబాట పట్టింది. ఎక్కడికక్కడ కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగట్టే పనిలో నిమగ్నమయ్యింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో స్థానిక సమస్యలపై సమరశంఖం పూరించారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని హుజురాబాద్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళితులతో కలిసి రెండు రోజుల క్రితం ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులకు బిఆర్ఎస్ తో పాటు దళితులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గాయాలపాలయ్యారు. ఈనెల 20 లోగా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయకుంటే రణరంగమే సృష్టిస్తామని హెచ్చరించారు. రైతు సమస్యలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మహా పాదయాత్ర చేపట్టారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల నుంచి జగిత్యాల వరకు పాదయాత్ర నిర్వహించారుపాదయాత్రలో ఎమ్మెల్యే సంజయ్ తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. సంజయ్ కి సంఘీభావంగా పాదయాత్రలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతు సమస్యలపై ఏకరువు పెడుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని, ఎకరాకు 15 వేల చొప్పున రైతు బంధు ఇవ్వాలని, రైతుల పండించిన అన్ని పంటలకు బోనస్ 500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా రైతు సమస్యలపై దృష్టి పెట్టి అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలవాలని డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చి వేసిన ఇళ్ళకు, దుకాణాలకు పరిహారం ఇవ్వాలని రామగుండంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని... గోదావరిఖని, ఎన్టీపీసీ లో రోడ్డు వెడల్పులో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి తగిన పరిహారం చెల్లించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ బాలాజీ

**వాస్తవ నేస్తం,బోనకల్:** ఈ మధ్యకాలంలో సమాజంలో పబ్లిక్ ప్రదేశాలలో ఎవరికైనా సమస్య వచ్చిందంటే ఎనక ముందు ఆలోచించకుండా ఇప్పటి యువత వారికి సహాయక సహకారాలు అందించటానికి ముందుకొస్తున్న విషయాన్ని మనం చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఆటోలో ప్రయాణం చేస్తుంటారు. ఆ ప్రయాణ సమయంలో ప్రయాణికులకు ఏదైనా ఆరోగ్యపరంగా సమస్య వచ్చిందంటే అప్పటికప్పుడు వారికి సహాయక పడేది ఒక ఆటో డ్రైవర్ మాత్రమే.. ఇలా ఓ ప్రయాణికురాలికి బోనకల్ మండల కేంద్రంలో బుధవారం ఆరోగ్య సమస్య వచ్చి పడింది. వివరాల్లోకి వెళితే.. వరంగల్ నుండి జగ్గయ్యపేట లో గల తన కూతుర్ని చూడడానికి వెళుతున్న చింతల సుజాత వయసు సుమారు 45 సంవత్సరాలు. గల మహిళ బోనకల్ లో ఆటో స్టాండ్ లో బీపీ డౌన్ కావడం వలన ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయింది.. ఇది గమనించిన అక్కడే ఉన్న ఆటో డ్రైవర్ బానోత్ బాలాజీ నాయక్. వెంటనే స్పందించి తన ఆటోలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించి ప్రధమ చికిత్స చేయించారు. తదుపరి మెరుగైన వైద్యం కోసం తన సొంత ఆటోలోనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమే కాకుండా ఆమె ఆరోగ్యం మెరుగుపడే వరకు దగ్గరే ఉండి చూసుకున్నారు. ఇది తెలుసుకున్న సహచర ఆటో డ్రైవర్లు మరియుగ్రామ ప్రజలు బాలాజీ నాయక్ ను అభినందించారు.



### ఆపదలో ఉన్న మహిళను కాపాడడం అభినందనీయం: మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ

రేక్కడితే గాని డొక్కాడని ఆటో డ్రైవర్ల పరిస్థితి ప్రస్తుత పరిస్థితుల్లో ఉందని ఇలాంటి సమయంలో కూడా బోనకల్ గ్రామానికి చెందిన బానోతు బాలాజీ కుటుంబ జీవనం కోసం ఆటో డ్రైవర్ పూర్తి చేసుకుంటూ బ్రతుకుతూ మరి ఏ రోజుకు ఆ రోజు ఆటో పై వచ్చిన డబ్బులతోనే కుటుంబాన్ని నడిపించుకునే పరిస్థితి ఉన్నప్పటికీ ఓ మహిళ ఆపదలో ఉన్న విషయాన్ని గమనించిన బాలాజీ తన ఒకరోజు సమయాన్ని కేటాయించి ఆ మహిళకు దగ్గరుండి వైద్య సేవ అందించడానికి తన వంతు సహాయం చేసినందుకు నిజంగా బానోతు బాలాజీని ప్రతి ఒక్కరు అభినందించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆర్థికంగా చాలా వెనకబడుతున్నారని,నాలుగు రూపాయలు సంపాదించుకునే సమయంలో ఇలాంటి సహాయ సహకారాలు అందించడం మరి ఆటో డ్రైవర్ల వృత్తికి గౌరవం కలిగించిందని బోనకల్ మండల మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ బాలాజీనీ అభినందించారు.

## జనరిక్ షాపులతో లాభాల పంట




ఎక్కడైనా లాభదాయకంగా జరిగే వ్యాపారాలు కొన్ని ఉంటాయి. వాటిలో మెడికల్ షాపు ఒకటి. అందులోనూ జనరిక్ మెడికల్ షాపులకు ప్రజల ఆదరణ చాలా బాగుంటుంది. సాధరణ దుకాణాలతో పోల్చితే ఇక్కడ మెడిసిన్ ధరలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే ప్రజలు జనరిక్ మెడికల్ షాపులను వెతు?క్కుంటూ వస్తారు. ఈ నేపథ్యంలో జనరిక్ మెడిసిన్ వ్యాపారం చేయాలనుకునే వారికి దవా ఇండియా మంచి అవకాశం కల్పిస్తోంది. దవా ఇండియా జనరిక్ ఫార్మసీ కంపెనీని దేశంలో 2017లో ప్రారంభించారు. జనరిక్ ఔషధాలు, ఆరోగ్య సంబంధ వాటిని ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది.ఈ కంపెనీ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి ఆదరణ ఉంది. దవా ఇండియా తన స్టోర్లను దేశ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. దానిలో భాగంగా ఫ్రాంచైజీలను అత్యంత తక్కువ ధరలకే కేటాయిస్తోంది. జనరిక్ వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారికి ఇది మంచి అవకాశం. ఈ కంపెనీకి ఇప్పటికే దేశంలో 1261 కంటే ఎక్కువ స్టోర్లు ఉన్నాయి. జనరిక్ ఔషధాలు, ఆరోగ్యం, ఓటీసీ, సౌందర్య సాధనాలు, న్యూట్రాస్యూటికల్స్, ప్రోటీన్ సప్లిమెంట్స్, ఆయుర్వేద ఉత్పత్తుల విభాగంలో దవా ఇండియా సేవలు అందిస్తోంది. ముఖ్యంగా జనరిక్ మెడిసిన్‌ను అత్యంత తక్కువ ధరకు అందించడం దీని ప్రధాన లక్ష్యం. మిగిలిన వాటితో పోల్చితే దవా ఇండియా ఫ్రాంచైజీలలో జనరిక్ మందుల ధరలు చాలా తక్కువగా ఉంటాయి. ధర తక్కువగా ఉంటే ప్రజల ఆదరణ బాగుంటుంది. దవా ఇండియా ఫ్రాంచైజీ తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఈ కంపెనీ నుంచి దాదాపు 3 వేలకు పైగా ఉత్పత్తులు విడుదలవుతున్నాయి. తద్వారా కస్టమర్ల ఆదరణ పెరిగి అమ్మకాలు, లాభాలు బాగుంటాయి. ఫ్రాంచైజీ తీసుకున్న వారికి కంపెనీ అధిక లాభాల మార్జిన్ అందిస్తోంది. దాదాపు 25 శాతం తగ్గింపుతో పాటు కొన్నిసార్లు 10 శాతం అదనపు లాభం కూడా ఇస్తోంది.

## ఫోన్‌లోని యాప్‌లతో ఇంత ప్రమాదమా..?

అనేక ప్రయోజనాలు ఉన్న స్మార్ట్ ఫోన్ తో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా మన వ్యక్తిగత సమాచారం తస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా ఈ సమస్య తప్పదు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం. స్మార్ట్ ఫోన్‌ను మనం మెలకువగా ఉన్నంత సేపూ వినియోగిస్తు?స్తాం. ఏ అర్ధరాత్రి సమయానికి నిద్ర పోతాం. ఆ సమయంలో ఫోన్‌కు రెస్ట్ ఇచ్చామని భావిస్తాం. అయితే మీ ఫోన్ అస్సలు నిద్రపోకుండా ఉంటే అవకాశం ఉంది. మీకు తెలియకుండా రహస్యంగా పనిచేస్తూ ఉండవచ్చు. మీ అనుమతి లేకుండా సమాచారం, వ్యక్తిగత వివరాలను వేరొకరి పంపే పని చేస్తూ ఉండవచ్చు. సాధారణంగా స్మార్ట్ ఫోన్ లో అనేక యాప్‌లు ఉంటాయి. వాటిని ఉపయోగించి వివిధ పనులు చేసుకుంటూ ఉంటాం. ఆర్థిక లావాదేవీలు, టిక్కెట్ల బుక్కింగ్, వినోదం, సంగీతం.. ఇలా అనేక రకాల యాప్ లను వినియోగిస్తాం. అయితే చాలా యాప్ లు ఫోన్ బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూనే ఉంటాయి. మీరు పడుకున్నా సరే అవి పనిచేస్తూనే ఉంటాయి. మీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్టోర్ చేస్తాయి. మీ లొకేషన్ ట్రాకింగ్, మెసేజ్‌ల రీడింగ్, కాల్ లాగ్ యాక్సెస్ చేస్తూ ఉంటాయి. ఫోన్‌లో వివిధ యాప్ లను ఇన్ స్టాల్ చేసేటప్పుడు కొన్ని అనుమతులు అడుగుతారు. వాటిని మనం గుడ్డిగా ఓకే చేస్తాం. వాటిలో కెమెరా ఉపయోగించడానికి, మైక్రో ఫోన్ ఉపయోగించడానికి, కాంటాక్ట్స్ యాక్సెస్ చేయడానికి అనుమతులు కోరతారు. ఆ యాప్ ను తొందరగా ఇన్ స్టాల్ చేయాలనే కంగారులో అన్నింటికీ ఓకే చెప్పుకుంటూ వెళ్లిపోతాం. అదే అందరూ చేసే ముఖ్యమైన తప్పు. ఇలా అనుమతులు ఇవ్వడం వల్లనే మన డేటా అంతా తస్కరణకు గురవుతుంది.

## గొనె సంచుల కోసం రైతుల ఆందోళన




**వాస్తవ నేస్తం,పోతంగల్ :** మండల కేంద్రలోని కల్లూరు గ్రామ రైతులు గొనె సంచులు రావడం లేదని రోడ్ పై వచ్చి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతు.. గత నాలుగు రోజుల నుండి గోనెసంచులు రాకపోవడం తో ఎక్కడి వరి కుప్పలు అక్కడే ఉన్నాయని కట ఆగిపోయిందని ఇప్పడికే పలుచోట్లా గ్రామంలోగడ్డి వాములకు, ఇడ్లకు అగ్గిపెట్టెడం తో తమవరి కుప్పలు పంటపొలాలలో, రోడ్ల పై ఉండడంతో భయందోళనకు గురు అవుతున్నాము అని దయచేసి మా యొక్క ఆవేదనను అర్థం చేసుకొని గోనెసంచులు పంపించి వరి కొనుగోలు తొందరగా చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పులకంటి బాలయ్య, పోచయ్య, భాస్కర్,లక్ష్మయ్య,బాలాజీ, బిర్గొండ, మధవ్ రెడ్డి,దేవేందర్, రాజు,లింగం, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండలంలోని కొడిచెర్ల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్టు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది వారి చేత కోటగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

## 15 ఏళ్లు... 200 దొంగతనాలు


**మెదక్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం పోలీసులు 200లకు పైగా చోరీలు చేసిన ఘరానా దొంగను అరెస్టు చేశారు. తాళలు ఉన్న ఇళ్లు లక్ష్యంగా చోరీలు చేయడం, మారు వేషాలతో తప్పించుకు తిరగడం ఈ దొంగకు పరిపాటి. దీంతో పాటు చోరీ తర్వాత బట్టలు మార్చుకుని జనంలో కలిసిపోతుంటాడు.తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా పట్టపగలే వరుస చోరీలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న ఘరానా దొంగను సంగారెడ్డి జిల్లా జిన్నారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అతడు ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు జిల్లాలో 200 లకి పైగా ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. కాగా ఇళ్లల్లో దొంగతనాలు చేసి పోలీసుల కళ్లుగప్పి మారువేషాల్లో తిరుగుతుంటాడు.జిన్నారం సీఐ సుదీర్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం వారం రోజుల కిందట గుమ్మడిదలకు చెందిన చిలుముల రవీందర్ రెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి పూజకు వెళ్లి తిరిగొచ్చేలోపే ఇంట్లో చోరీ జరిగి 31 తులాల బంగారం ఆభరణాలు దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ కేసును నమోదు చేసుకున్న పోలీసులు సవాలుగా తీసుకొని ఒక టీంగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల దర్యాప్తులో భాగంగా నిందితుడు గుమ్మడిదలలో చోరీ చేసిన బంగారాన్నిచార్మినార్ లోని ఓ దుకాణంలో కరిగించి 24 క్యారెట్ ల బంగారు బిస్కెట్ తీసుకున్నాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు హమీద్ సయ్యద్ అలియాస్ అహ్మద్ (42)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి బంగారు బిస్కెట్ తో పాటు చరవాణి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించగా పలు విషయాలు బయటపడ్డాయివరంగల్ జిల్లాకు చెందిన హమీద్ సయ్యద్ అలియాస్ అహ్మద్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని చార్మినార్ నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడు 15 సంవత్సరాలుగా పగటి పూట తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. నిందితునిపై తెలంగాణలోని పలు జిల్లాలో సుమారు 150 నుంచి 200 దొంగతనాల కేసులు నమోదయ్యాయని విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పోలీసులకు దొరకాకుండా ఇళ్లలో దొంగతనం చేసిన తర్వాత తాను వేసుకున్న బట్టలు తీసివేసి తన వెంట తెచ్చుకున్న వేరే బట్టలు వేసుకొని ప్రజల్లో కలిసిపోతాడన్నారు. ఈ విధంగా పోలీసులను తప్పుదోవ పట్టిస్తాడు.ఇప్పటివరకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 56, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 22, రాచకొండ పరిధిలో 09, ఆదిలాబాద్ జిల్లాలో 10, సంగారెడ్డి జిల్లాలో 07, నిజామాబాద్ జిల్లాలో 05, వరంగల్ జిల్లాలో 02, కరీంనగర్ లో 08, సిద్దిపేటలో 01, మెదక్ లో 01చొప్పున కేసులు నమోదయినట్లు గుర్తించారు. ఈ కేసును వారం రోజుల్లోనే ఛేదించి నిందితుడిని పట్టుకున్న ఎస్ఐ, సిబ్బందిని సీఐ అభినందించారు.

## మూడు జిల్లాల్లో అమోయ్‌కుమార్ భూలీలలు



**హైదరాబాద్ :** తెలంగాణలో ఈ మధ్య బాగా పాపులర్ అయిన అధికారి ఐఏఎస్ అమోయ్‌కుమార్. ఆయన భూలీలలకు ఏకంగా ఈడీ రంగంలోకి దిగిందంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్, ఆర్డీఓ, తహశీల్దార్ ఇలా అందరూ కట్టకట్టుకుని ఈడీ ముందు వాలిపోయారు.లేటెస్ట్‌గా మూడు జిల్లాల నుంచి సీఎంవోకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అండ దండలతో యథేచ్ఛగా భూ బదలాయింపులకు ఆయన పాల్పడినట్టు తెలుస్తోంది. మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో పెద్దఎత్తున ప్రభుత్వ భూములు ప్రైవేట్ పరం చేశారన్నది అందులోని అసలు సారాంశం.దీంతో మూడు జిల్లాల భూములపై రేవంత్ సర్కార్ ఫోకస్ చేసింది. కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ బయటకు తీయాలని సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్లినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ధరణికి ముందు ఆ తర్వాత ఉన్న ల్యాండ్ వివరాలను పోల్చి చూడాలని ఆదేశాలు వెళ్లినట్టు తెలుస్తోంది. ధరణిలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకుని ప్రైమ్ ఏరియాలో కోట్లాది రూపాయల విలువ చేసే భూములను తక్కువ ధరకి ప్రైవేట్ వ్యక్తుల పేరిట మార్చారన్నది ఆయనపై ప్రధాన ఆరోపణ.భూముల వ్యవహారంపై రెవిన్యూ, ఎండోమెంట్, ఫారెస్ట్ అధికారులు రంగంలోకి దిగేశారు. వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ధరణికి ముందు ఆ తర్వాత భూముల్లో చాలా వ్యత్యాసం ఉన్నట్లు కనిపిస్తోంది.2014 ముందు ప్రభుత్వ భూములు ఎంతమేరకు ఉన్నాయో తెలియని పరిస్థితి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కింద సుమారు 35 వేల ఎకరాల భూముల వివరాలు ధరణిలో నమోదు కాలేదు. వాటితోపాటు అసైన్డ్ భూముల వివరాలను అధికారులు పైకి తీస్తున్నారు.కొద్దిరోజుల కిందట ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత ఎన్ఐసీకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో గత ప్రభుత్వంలో జరిగిన భూముల అక్రమాల వెలికి తీత మరింత సులభమని అవుతుందని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.

## వివేక్ రామస్వామికి ట్రంప్ షాక్...



**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. 312 ఎలక్టోరల్ ఓట్లతో వైట్‌హౌస్‌లో అడుగు పెట్టబోతున్నారు. 2025, జనవరిలోఅధికార మార్పిడి జరుగనుంది. ఈ నేపథ్యంలో ఆయన తన పాలకవర్గం కూర్పుపై కసరత్తు చేస్తున్నారు. సమర్థులు, పార్టీలోని తన విధేయులకు కీలక బాధ్యతలు ఇప్పగిస్తారని తెలుస్తోంది. ఈమేరకు ఇప్పటికే కొంతమంది పేర్లు అమెరికా మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే.. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీకి హ్యాండ్ ఇచ్చిన ట్రంప్.. తాజాగా వివేక్ రామస్వామికి కూడా మొండి చేయి చూపారని ప్రచారం జరుగుతోంది. కీలకమైన విదేశాంగ శాఖ కార్యదర్శి పదవికి తన సన్నిహితుడైన మర్కో రూబియా పేరును ఆయన పరిశీలిస్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీంతో రామస్వామి ఆశలు గల్లంతయ్యాయనిఅంటున్నారు.ఇండో అమెరికన్ అయిన వివేక్ రామస్వామికి ట్రంప్ విదేశాంగ శాఖ కార్యదర్శి పదవి ఇస్తారని గతంలో చర్చ జరిగింది. ఇప్పుడు మార్కో పేరును తెరపైకి తెచ్చిన క్రమంలో వివేక్ రామస్వామికి కూడా ట్రంప్ హ్యాండ్ ఇస్తారా అన్న చర్చ జరుగుతోంది. కొందరు వివేక్‌కు వేరే పదవి ఇస్తారని అంటుండగా, కొందరు నిక్కీ హేలీ తరహాలోనే వివేక్‌ను పక్కన పెడతారని పేర్కొంటున్నారు.

వివేక్ రామస్వామి అధ్యక్ష అభ్యర్థి కోసం రిపబ్లికన్ పార్టీలో ట్రంప్‌తో పోటీ పడ్డారు. నిక్కీహేలీ, వివేక్ రామస్వామి ప్రైమరీలో ట్రంప్‌కు గట్టి పోటీ ఇస్తారని అంతా భావించారు. కానీ, రామస్వామి కనీస పోటీ కూడా ఇవ్వలేదు.

నిక్కీ హేలీ కొన్ని రాష్ట్రాల్లో పోటీ ఇచ్చారు. కానీ, ట్రంప్‌ను అధిగమించలేదు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చాక వీరికి మంత్రి పదవులు వస్తాయని భావించారు. కానీ, నిక్కీ హేలీని తన కార్యవర్గంలోకి తీసుకోవడం లేదని ట్రంప్ ప్రకటించారు. తన సోషల్ మీడియాలో ఈమేరకు పోస్టు చేశారు. ఇక వివేక్‌రామస్వామి విషయంలో ట్రంప్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ, వివేక్ ఆశించిన విదేశాంగ శాఖ కార్యదర్శి పదవికి మరొకరి పేరు పరిశీలించడంతో ఆయన ఆశలు ఆవిరయ్యాయి.ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మార్క రూబియో కీలకంగా వ్యవహరించారు. రూబియో 2010 నుంచి సెనెట్‌లో పనిచేశారు. రీ మార్కో రూబియో ప్రస్తుతం ఇంటెలిజెన్స్‌పై సెనెట్ సెలెక్ట్ కమిటీలో వైస్ చైర్మన్‌గా ఉన్నారు. రిపబ్లికన్ పార్టీ తరఫున జేడీ వాన్‌ను ట్రంప్ రన్నింగ్‌మేట్‌గా ప్రకటించకముందే రూబియో ఆ రేసులో ఉన్నారు. అయితే వాన్ రన్నింగ్‌మేట్ కావడంతో రూబియోకు కేబినెట్ పదవి ఖాయమని తెలుస్తోంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com